TELUGU NEWS TIMES

# తెలుగు న్యూస్ టైమ్స్

జాతీయ దిన పత్రిక

9043514736, 9840467131

J.M.Nayudu
Cell: 91 9840066999
SCCI
Sai Charan Comfort Inn
(Luxury Service Apartments)
Plot No. 1286 & 1345, 5th Street, Golden Colony, Anna Nagar West Extn., Mugappair, Chennai-50.
Mobile : +91 9840089859, E-mail : saicomfortinn@gmail.com

చెన్నై సంపుటి : 03 సంచిక : 357 మంగళవారం 22 ఏప్రిల్ 2025 ఎడిటర్ : సిహెచ్. ముకుందరావు పేజీలు : 04 వేల : 03 ONLINE E- PAPER

## ఇప్పటికే మాపై విమర్శలు



- కార్యనిర్వాహక వ్యవస్థ అధికారాల్లోకి చొరబడుతున్నామని ఆరోపణలు
- పశ్చిమ బెంగాల్‌లో అల్లర్లపై నివేదిక కోరాలన్న పిటిషన్ మీద కాబోయే సీజేఐ గవాయ్ వ్యాఖ్యలు
- ఓటీటీ, సోషల్ మీడియాలో అశ్లీలతను నిలువరించాలన్న పిటిషన్‌పైనా ఇదే తరహాలో..
- కేంద్రమే నిబంధనలు రూపొందించాలని వ్యాఖ్య



# వాణిజ్య చర్చలు భేష్

- ఉభయులకు లాభదాయకంగా ఒప్పందం కుదుర్చుకుంటాం
- ప్రధాని నరేంద్ర మోదీ, అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్
- 4 రోజుల భారత పర్యటనకు కుటుంబంతో వచ్చిన వాన్స్
- ఉపాధ్యక్షుడిగా తెలుగింటి అల్లుడి తొలి అధికారిక పర్యటన
- భారతీయ వస్త్రధారణలో వాన్స్-ఉష పిల్లలు
- తొలిరోజు ఢిల్లీలో మోదీతో భేటీ, విందు ఇచ్చిన ప్రధాని
- పిల్లలకు ఇల్లంతా చూపించి నెమలీకలు ఇచ్చిన ప్రధాని
- నేడు, రేపు జైపూర్, ఆగ్రాల సందర్శన, అట్నుంచే అమెరికాకు

ఇరు దేశాలకు లాభదాయకంగా ఉండే వాణిజ్య ఒప్పందం దిశగా భారత్, అమెరికా అధికారుల మధ్య జరుగుతున్న చర్చలు చెప్పుకోదగ్గ ప్రగతి సాధించడాన్ని భారత ప్రధాని నరేంద్ర మోదీ, అమెరికా ఉపాధ్యక్షుడు స్వాగతించారు. సోమవారం వారిద్దరూ ప్రధాని నివాసంలో ఇరు దేశాల అధికారులతో కలిసి రక్షణ, ఇంధనం, వ్యూహాత్మక సాంకేతిక పరిజ్ఞానంలో మరింత సహకారం గురించి విస్తృతంగా చర్చలు జరిపారు.

## పోప్ ఫ్రాన్సిస్ అస్తమయం



- ప్రజలకు ఈస్టర్ శుభాకాంక్షలు తెలిపిన మరుసటి రోజే తుదిశ్వాస విడిచిన పోప్
- శ్వాసకోశ సమస్యలతో ఇటీవల ఆస్పత్రిలో..
- మూడు రోజులు సంతాప దినాలుగా ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం

క్యాథలిక్ మతపెద్ద, రోమ్ బిషప్ పోప్ ఫ్రాన్సిస్(88) ఇక లేరు. ఆదివారం ఈస్టర్ సందేశం ఇచ్చిన ఆయన ఇటలీ కాలమానం ప్రకారం.. సోమవారం ఉదయం 7.35 గంటలకు వాటికన్ సిటీలోని తన కాసా శాంటా మార్టా నివాసంలో తుది శ్వాస విడిచారని వాటికన్ ప్రకటించింది.

## టీటీడీలో వేగంగా డిజిటలైజేషన్



- పాత రికార్డుల సంరక్షణకు చర్యలు
- ఇప్పటికే 2.21 కోట్ల పేజీల స్కాన్
- ఇలాగే మిగిలిన రికార్డులు కూడా
- తాజాగా టీటీడీ రూ.3 కోట్లు విడుదల

టీటీడీలోని పాత పత్రాల డిజిటలైజేషన్ పనులు వేగంగా సాగుతున్నాయి. ఇప్పటి వరకు దాదాపు 2.21 కోట్ల పేజీలను స్కాన్ చేశారు. మిగిలిన రికార్డులను కూడా వేగంగా డిజిటలైజేషన్ చేసేందుకు టీటీడీ అధికారులు ప్రత్యేక దృష్టిసారించారు. తాజాగా మరో రూ.3 కోట్ల నిధులను విడుదల చేసి ఈ ప్రక్రియను పూర్తిచేయాలని టీటీడీ ఆదేశించింది.

# రాజ్ కసిరెడ్డి అరెస్టు

- కలుగు నుంచి బయటికొచ్చిన లిక్కర్ డాన్
- గోవా నుంచి విమానంలో హైదరాబాద్‌కు.. అట్నుంచి అటే చెన్నైకి వెళ్లాలని పథకం
- ఆపై విదేశాలకు చెక్కేసే యోచన
- విమానాశ్రయం వద్ద 'సిట్' నిఘా
- ఎంతకీ బయటికి రాని రాజ్ కసిరెడ్డి
- లోపలికే వెళ్లి అరెస్టు చేసిన పోలీసులు
- విచారణకు వస్తా, వదిలేయాలని వినతి
- నమ్మలేమంటూ అరెస్టు చేసిన 'సిట్'
- విజయవాడకు తరలింపు..
- నేడు కోర్టు ముందు హాజరు



వైసీపీ హయాంలో మద్యం కుంభకోణాన్ని నడిపించిన రాజ్ కసిరెడ్డి అలియాస్ కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డిని 'సిట్' సిబ్బంది పట్టేసుకున్నారు. ఇప్పటికి నాలుగు సార్లు విచారణకు డుమ్మా కొట్టి... హైకోర్టు ఆదేశాలనూ బేఖాతరు చేసి... 'తప్పించుకుని' తిరుగుతున్న ఆయన ఎత్తును చిత్తు చేశారు.

## రేపు పదో తరగతి ఫలితాలు



- ఉదయం 10 గంటలకు విడుదల

పదో తరగతి పబ్లిక్ పరీక్షల ఫలితాలు బుధవారం ఉదయం 10 గంటలకు విడుదల చేయనున్నట్లు పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ వి.విజయరామరాజు ఓ ప్రకటనలో తెలిపారు. ఓపెన్ స్కూల్ టెన్త్, ఇంటర్మీడియట్ ఫలితాలు కూడా టెన్త్ ఫలితాలతో పాటే విడుదల చేస్తామన్నారు. అలాగే మనమిత్ర వాట్సాప్, లీప్ మొబైల్ యాప్‌లలో అందుబాటులో ఉంటాయన్నారు. 9552300009 నంబరుకు హాయ్ అని మెసేజ్ చేసి, విద్యా సేవల ఆప్షన్ ద్వారా ఫలితాలను పీడీఎఫ్ కాపీ రూపంలో పొందవచ్చన్నారు.

## నేడు వైసీపీ సలహా కమిటీ భేటీ



పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి వ్యవహార శైలిని నిరసిస్తూ సీనియర్ నేతలు ఒక్కరొక్కరుగా పార్టీని వీడుతున్న నేపథ్యంలో వైసీపీ రాజకీయ సలహా కమిటీ (పీఏసీ) సమావేశం కానుంది. జగన్ అధ్యక్షతన మంగళవారం తాడేపల్లి ప్యాలెసలో ఈ భేటీ జరుగుతుంది. కమిటీ కన్వీనర్ సజ్జల రామకృష్ణారెడ్డి, రాజ్యసభ సభ్యులు గొల్ల బాబూరావు, పిల్లి సుభాష్ చంద్రబోస్, మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం, మాజీ మంత్రులు పీడిక రాజన్నదొర, బూడి ముత్యాలనాయుడు, పినిపె విశ్వరూప్, ముద్రగడ పద్మనాభం, చెరుకువాడ శ్రీరంగనాథరాజు, మాజీ ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, మాజీ ఎమ్మెల్యే తోట త్రిమూర్తులు తదితరులు హాజరు కానున్నారని ఆ పార్టీ వర్గాలు తెలిపాయి. సార్వత్రిక ఎన్నికల్లో పార్టీ ఘోర పరాజయం పాలయ్యాక.. వైసీపీ ఇప్పటిదాకా రాజకీయపరమైన సమీక్షలు, నిర్ణయాలు చేయలేదు. మోపిదేవి వెంకటరమణ, బీద మస్తాన్‌రావు, ఆర్.కృష్ణయ్య, మాజీ ఉపముఖ్యమంత్రి ఆళ్ల నాని, మాజీ విప్ సామినేని ఉదయభానుతో పాటు పార్టీలో నంబర్ టూగా చలామణి అయిన విజయసాయిరెడ్డి కూడా పార్టీని వీడడం వైసీపీ శ్రేణులను కలవరపరుస్తోంది. ఇంకా ఎవరెవరు నిష్క్రమిస్తారోనని ఆందోళన చెందుతున్నారు. ఈ తరుణంలో జరుగనున్న పీఏసీ సమావేశంలో ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటారోనని ఆసక్తిగా చూస్తున్నారు.

## ఆ అధికారిని వదిలిపెట్టం

- జైలులో ప్రభుత్వ ఆతిథ్యం స్వీకరించాల్సిందే
- కోర్టు ప్రతిష్ఠతో చెలగాటం ఆడితే క్షమించబోం
- చట్టాన్ని గౌరవించనివారికి మినహాయింపు ఇవ్వం
- ఇళ్ల కూల్చివేతలో బాధితుల పిల్లలు కనిపించలేదా?
- ఉమ్మడి ఏపీ నాటి ఓ కేసులో సుప్రీంకోర్టు ఆగ్రహం..
- కూల్చిన ఇళ్లకు భారీ జరిమానా విధిస్తామని హెచ్చరిక

HOMOEOPATHIC CLINIC
Dr. Kolli Raju Consultant
MBS(H), M.D. (Hom)
(35 Years Experienced)
Dr. Parasa Radhamma
DHMS, M.B.S.(Homoeo)
Plot No. 137/33, 3rd Lane, Kamaraj Nagar, 5th East Street, Tiruvanmiyur, Near Bus Depot, Chennai - 600 041.
Consultation Offline and Online also available
WhatsApp Number :
94443 46846

Sri Muneswara
Mob : 90032 12627 / 90032 33359
శ్రీ శ్రీనివాసా రియల్ ఎస్టేట్
SRI SRINIVASA REAL ESTATE
Land Buying & Selling
No.98, Thiruneelaganda Nagar, Kavangarai, Chennai - 600 066. Email : mukeshnaveen.mg@gmail.com



# వాణిజ్య చర్చలు భేష్

చర్చల అనంతరం మోదీ వాన్స్ కుటుంబానికి విందు ఇచ్చారు. తెలుగింటి అల్లుడైన జేడీ వాన్స్ తన భార్య ఉషా చిలుకూరి, ముగ్గురు పిల్లలతో విందుకు హాజరయ్యారు. చర్చల సందర్భంగా మోదీ అమెరికా అధ్యక్ష, ఉపాధ్యక్షులకు శుభాకాంక్షలు తెలిపారు. ట్రంప్ ఈ ఏడాదే ట్రంప్ భారతదేశ పర్యటనకు వస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. మోదీ, వాన్స్ అనేక జాతీయ, అంతర్జాతీయ అంశాలపై అభిప్రాయాలను పంచుకున్నారు. రష్యా-ఉక్రెయిన్ సమస్యను ఇరు దేశాలు చర్చల ద్వారా పరిష్కరించుకోవాలన్న అభిప్రాయాన్ని మోదీ, వాన్స్‌లు వ్యక్తం చేశారు. ట్రంప్ తలపెట్టిన మేక్ అమెరికా గ్రేట్ ఎగైన్ లాంటిదే తాను తలపెట్టిన వికసిత భారత్ అని మోదీ గుర్తు చేశారు. తన కుటుంబం పట్ల మోదీ కనబరచిన ఆదరాభిమానాలకు వాన్స్ సంతోషం వ్యక్తం చేశారు. భారత ప్రజలతో స్నేహం, సహకారం మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు. ఇరు దేశాలకూ లాభదాయకంగా ఉండే సహకారానికి భారత్ కట్టుబడి ఉందని ప్రధాని మోదీ ప్రకటించారు. వాన్స్ తన కుటుంబం, అధికారులతో కలిసి ఎయిర్‌ఫోర్స్ 2 విమానంలో ఉదయం 9.50 గంటలకు ఢిల్లీలో దిగారు. కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్ వారికి స్వాగతం పలికారు. ఆయనతోపాటే వచ్చిన కుమారులు ఎవాన్(8), వివేక్(5), కుమార్తె మిరాబెల్(4) ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. అబ్బాయిలు కుర్తా పైజామా వేసుకోగా, కుమార్తె నీలాకుపచ్చ అనార్కలీ డ్రెస్‌లో మెరిసింది. రాగానే వాన్స్ కుటుంబం యమున ఒడ్డున ఉన్న అక్షరధామ్ ఆలయాన్ని సందర్శించింది. ఆలయం తన పిల్లలకు బాగా నచ్చిందని వాన్స్ చెప్పారు. వాన్స్ కుటుంబం జన్‌పథ్ లోని సెంట్రల్ కాటేజ్ ఇండస్ట్రియల్ ఎంపోరియంను సందర్శించారు. కాగితం గుజ్జు బొమ్మలు, తేనె, టీ పొడులు కొన్నారు.

అనంతరం వాన్స్, భారత ప్రధాని నరేంద్ర మోదీ, ఇరు దేశాల అధికారులు ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంలో ఉండాల్సిన అంశాలపై చర్చించారు. వాన్స్ కుటుంబం సాయంత్రం రాగానే మోదీ తన ఇంటిని, తోటను పిల్లలకు తిప్పి చూపించారు. వాన్స్ పిల్లలు ఆసక్తిగా అనేక ప్రశ్నలు వేస్తూ మోదీతో మాట్లాడారు. ఆయన ఓపికగా వారికి సమాధానం ఇచ్చారు. మోదీ ఇచ్చిన నెమలి ఈకలను పిల్లలు సంతోషంగా తీసుకున్నారు. ఢిల్లీలోని ఐటీసీ మౌర్య షెరిటన్ హోటల్‌లో బస చేస్తున్న వాన్స్ కుటుంబం రాత్రి ప్రత్యేక విమానంలో జైపూర్ పర్యటనకు వెళ్లింది. అంబర్ ఫోర్ట్‌ను సందర్శిస్తారు. పర్యటనలో భాగంగా వాన్స్ 23న ఆగ్రాను సందర్శించనున్నారు. తిరిగి జైపూర్ వచ్చి అక్కడి నుంచి నేరుగా అమెరికా వెళతారు. అమెరికా ఉపాధ్యక్షుడి రాకతో ఢిల్లీలో భద్రతను భారీ ఎత్తున పెంచారు. అమెరికా ఉపాధ్యక్షుడిగా వాన్స్‌కు ఇదే తొలి భారత పర్యటన. ఆయనకు ముందు జో బైడెన్ ఉపాధ్యక్ష హోదాలో 2013లో భారత్‌లో పర్యటించారు. కాగా, క్యాథలిక్ క్రైస్తవుడైన జేడీ వాన్స్ ఆదివారం వాటికన్ సిటీలో అనారోగ్యంగా ఉన్న పోప్ ఫ్రాన్సిస్‌ను కలిశారు. ఆయన ఢిల్లీకి వచ్చేలోపు పోప్ మరణవార్త వెలువడింది. దాంతో వాన్స్ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.

# పోప్ ఫ్రాన్సిస్ అస్తమయం

ఫ్రాన్సిస్ శ్వాసకోశ సమస్యలు, డబుల్ న్యూమోనియాతో ఫిబ్రవరి 14న ఆస్పత్రిలో చేరి 38 రోజుల పాటు చికిత్స తీసుకున్నారు. ఆపై కోలుకుని డిశ్చార్జి అయ్యారు. ఆదివారం సెయింట్ పీటర్ స్క్వేర్‌లో ప్రజలకు స్వయంగా ఈస్టర్ శుభాకాంక్షలు కూడా చెప్పారు. భక్తులకు ఈస్టర్ సందేశం ఇచ్చారు. మరుసటి రోజే ఆయన ప్రాణాలు కోల్పోయారు. గుండె పోటుతో ఆయన మరణించినట్లు ఇటలీ వార్త సంస్థలు పేర్కొంటున్నాయి. అయితే దీనిపై అధికారిక ప్రకటన రాలేదు. కాగా, ఈస్టర్ సందర్భంగా అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్.. పోప్ ఫ్రాన్సిస్‌ను కలిశారు. ప్రధాని మోదీ 2021, 2024లో ఫ్రాన్సిస్‌ను కలిసి భారతదేశానికి ఆహ్వానించారు.

పోప్ ఫ్రాన్సిస్ వచ్చే ఏడాది భారతదేశానికి రావాల్సి ఉండగా, ఇంతలోనే ఆయన మరణించడం బాధాకరం. కాగా, ఫ్రాన్సిస్ మృతి పట్ల భారత ప్రభుత్వం మూడు రోజులు సంతాప దినాలుగా ప్రకటించింది. మంగళవారం, బుధవారం, అలాగే ఫ్రాన్సిస్ అంత్యక్రియలు నిర్వహించే రోజు సంతాప దినాలుగా పాటించాలని తెలిపింది. కాగా, 1937లో పోప్ ఫ్రాన్సిస్ అర్జెంటీనాలో జన్మించారు. పోప్ బెనడిక్ట్ తర్వాత 2013లో ఫ్రాన్సిస్ 266వ పోప్‌గా బాధ్యతలు చేపట్టారు. ఫ్రాన్సిస్ ప్రజల పోప్‌గా పేరు తెచ్చుకున్నారు. పోప్ ఫ్రాన్సిస్ సామాజిక అంశాలపై ఆయన మాట్లాడుతుండే వారు. కాగా, దక్షిణ అమెరికా నుంచి పోప్‌గా ఎన్నికైన తొలి వ్యక్తి ఫ్రాన్సిస్ కావడం విశేషం. పోప్ అంత్యక్రియల ప్రక్రియలో ఫ్రాన్సిస్ కొంతకాలం క్రితం కొన్ని మార్పులు చేశారు. వాటికన్ సిటీ వెలుపల కూడా పోప్‌ను సమాధి చేసేలా ఆయన మార్పులు చేశారు.

ఫ్రాన్సిస్ తనను బాసిలికా ఆఫ్ శాంటా మరియా మ్యాగోరియాలో సమాధి చేయాలని కోరుకున్నారు. పోప్ మరణాన్ని ధ్రువీకరించిన తర్వాత ఆయన ఉంగరాన్ని ధ్వంసం చేస్తారు. పోప్ పార్థివ దేహాన్ని బాసిలికా ప్రజల సందర్శనార్థం ఉంచుతారు. ఆపై ఆచారాల ప్రకారం పోప్ పార్థివదేహాన్ని ఖననం చేస్తారు. పోప్ చనిపోయిన తర్వాత 4 నుంచి 6 రోజుల్లో అంత్యక్రియలు పూర్తిచేస్తారు. అంత్యక్రియల తర్వాత 9 రోజులు సంతాప దినాలు పాటిస్తారు. అవి పూర్తయ్యాక తదుపరి పోప్ ఎన్నిక ప్రక్రియ మొదలు పెడతారు. పోప్ ఫ్రాన్సిస్ మరణం పట్ల భారత్ క్యాథలిక్ బిషప్స్ కాన్ఫరెన్స్‌తో పాటు ప్రధాని మోదీ, రక్షణ మంత్రి రాజ్‌నాథ్, విదేశాంగ మంత్రి జైశంకర్, ఖర్గే, సీఎం రేవంత్‌రెడ్డి, కేసీఆర్ తదితరులు సంతాపం ప్రకటించారు. ఫ్రాన్సిస్ మరణంతో తదుపరి పోప్ ఎవరనే చర్చ మొదలైంది. తదుపరి పోప్ రేసులో ఇటలీకి చెందిన 70ఏళ్ల కార్డినల్ పిట్రో పెరోలిన్, డెమొక్రటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగోకు చెందిన 65ఏళ్ల కార్డినల్ ఫ్రిడోలిన్ అంబోంగో బెసుంగు, ఇటలీకి చెందిన 69ఏళ్ల కార్డినల్ మెట్టో పేర్లు వినిపిస్తున్నాయి.

**పోప్ ఎంపిక విధానం?**

పోప్ ఎన్నికకు రహస్య ఓటింగ్ నిర్వహిస్తారు. 80 ఏళ్ల లోపు వయసున్న కార్డినల్స్ ఈ ఓటింగ్‌లో పాల్గొంటారు. మొత్తం 252 మంది కార్డినల్స్‌లో 138 మందికి ఓటింగ్‌లో పాల్గొనే అర్హత ఉంది. రోజుకు నాలుగు రౌండ్ల ఓటింగ్ చొప్పున ఎవరైన అభ్యర్థికి మూడింట రెండొంతుల మెజారిటీ వచ్చేవరకు ఓటింగ్ జరుగుతుంది. ప్రతి సెషన్‌లో బ్యాలెట్ పేపర్లకు నల్లటి పొగ వెలువడే రసాయనాలు కలిపి కాల్చుతారు. ఆ సమయంలో ఏ అభ్యర్థి పేరు బ్యాలెట్ పేపర్ కాల్చుతుండగా తెల్లటి పొగ వస్తుందో ఆ అభ్యర్థి పోప్‌గా ఎన్నికైనట్లు. పోప్ ఎన్నికలో ఆరుగురు భారత కార్డినల్స్‌కు ఓటు వేసే అర్హత ఉంది. వారు కార్డినల్ ఫిలిప్ నెరీ ఫెర్రో(72), కార్డినల్ క్లిమిస్ బెసిలియోస్(64), కార్డినల్ అంథోని పూల(63), కార్డినల్ జార్జ్ జాకోబ్ కూవకడ్(51), కార్డినల్ ఓస్వల్డ్ గ్రెసియస్(80), కార్డినల్ జార్జ్ అలెంచెరి(79).

# మన జోన్‌పై రైల్వే రివర్స్

ముందు కార్యకలాపాలు మొదలుపెట్టి ఆ తరువాత భూమిని సేకరించి నిర్మాణాలు చేపట్టారు. కానీ, ఇక్కడ మాత్రం ముందు నిర్మాణాలు.. ఆపైనే ఆపరేషన్లు అని రైల్వేశాఖ చెబుతుండటం పలు అనుమానాలకు తావిస్తోంది. అత్యధిక ఆదాయం వచ్చే వాల్తేరు డివిజన్‌ను వదులుకోవడం ఇష్టం లేని ఒడిశాలోని తూర్పు కోస్తా రైల్వే జోన్ అధికారులు తెర వెనుక రాజకీయాలు చేస్తున్నారని చెబుతున్నారు. విశాఖలో జోన్ ఆపరేషన్లు మొదలుకాకుండా వారే అడ్డం పడుతున్నారని తెలుస్తోంది. రాష్ట్ర విభజనలో భాగంగా విశాఖకు ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐఐఎం), పెట్రోలియం యూనివర్సిటీ, గిరిజన యూనివర్సిటీలు వచ్చాయి. వీటిని ముందు అద్దె భవనాల్లో ప్రారంభించి...ఆ తరువాత నిర్మాణాలు పూర్తి చేసి, వాటిలోకి తరలించారు. ఏపీ మెడ్‌టెక్ జోన్‌ను కూడా అలాగే చేశారు. ఇది దేశవ్యాప్తంగా అమలులో ఉన్న విధానం. అంత ఎందుకు..? ఏపీకి రాజధాని నగరం లేకుండానే తెలంగాణ నుంచి తరలివచ్చేశారు.

ఇప్పుడు ఓ వైపు పరిపాలన సాగిస్తూ మరోవైపు అమరావతి నిర్మాణం చేపడుతున్నారు. ఇంత చిన్న లాజిక్ కేంద్రం ఎందుకు మిస్ అయ్యారో మరి! మరోవైపు రైల్వే మంత్రిని నిలదీసి వెంటనే జోన్ కార్యకలాపాలు ప్రారంభించాలని రాష్ట్ర ఎంపీలు అడగలేకపోతున్నారు.

జోన్ ఆపరేషన్ విషయంలో జాప్యానికి ఇదీ ఒక కారణమని చెబుతున్నారు. సికింద్రాబాద్ కేంద్రంగా ఉన్న దక్షిణ మధ్య రైల్వే నుంచి విడదీసిన గుంటూరు, గుంతకల్, విజయవాడ డివిజన్లను, విశాఖ కేంద్రంగా ఉన్న వాల్తేరు డివిజన్‌ను కలిపి 'దక్షిణ కోస్తా' జోన్‌గా ప్రకటించారు. దాదాపు ఏపీ మొత్తం ఈ జోన్‌లోనే ఉంది. ఇది ఒక్క విశాఖపట్నం ప్రజలకు పరిమితం కాదు. రాష్ట్రం అంతటికీ సేవలు అందిస్తుంది. కొత్త రైళ్లు కావాలన్నా, రైల్వే లైన్లు కావాలన్నా జోనల్ అధికారులే ప్రతిపాదనలు పెట్టాలి. అలా జరగాలంటే, ముందు జోన్ ఆపరేషన్లు మొదలు కావాలి. రైల్వేజోన్‌కు జనరల్ మేనేజర్ ప్రధాన అధికారి. ఆయనను తక్షణమే నియమించి విశాఖపట్నం పంపిస్తే ఆపరేషన్లు మొదలవుతాయి. పనులన్నీ ఒక క్రమపద్ధతిలో, వేగంగా పూర్తవుతాయి.

**రాయగడ డివిజన్‌లో మొదలైన ఆపరేషన్**

కొత్త జోన్‌లో భాగంగా వాల్తేరు డివిజన్ నుంచి విడదీసిన ప్రాంతాలతో ఒడిశాలోని రాయగడ కేంద్రంగా కొత్త డివిజన్ ఏర్పాటుచేశారు. ఇది భువనేశ్వర్ కేంద్రంగా పనిచేస్తున్న తూర్పు కోస్తా జోన్ పరిధిలోకి వస్తుంది. ఇది రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ అడ్డా కావడంతో (ఒడిశా నుంచి రాజ్యసభకు ప్రాతినిధ్యం) డివిజన్ ప్రకటించిన వెంటనే దానికి డివిజన్ రైల్వే మేనేజర్‌ని నియమించారు. భూసేకరణ, భవన నిర్మాణం లేకుండానే ఆపరేషన్ ప్రారంభించారు. అదే చొరవ విశాఖలోని జోన్ విషయంలో చూపించడం లేదు.

**జోన్ శంకుస్థాపన సంబరాలు ఏవీ?**

విశాఖలో ఈ ఏడాది జనవరి 8న కొత్త జోన్ కార్యాలయ నిర్మాణానికి ప్రధాని నరేంద్రమోదీ శంకుస్థాపన చేశారు. సాధారణంగా ఇలాంటి కార్యక్రమాలకు రైల్వే మంత్రి తప్పనిసరిగా హాజరవుతారు. కానీ విశాఖకు ఆ రోజు మంత్రి అశ్వినీ వైష్ణవ్ రాలేదు. ఇక్కడ జోన్ ఏర్పాటు ఒడిశాకు నష్టమనే భావన వారిలో బలంగా ఉంది. దాంతో ముఖం చాటేశారు. ఎక్కడెక్కడి నుంచో రైల్వే ఉన్నతాధికారులు అంతా వచ్చారు. కానీ ఇక్కడ స్థానికంగా ఉన్న రైల్వే అధికారులు, ఉద్యోగులెవరినీ ఈ కార్యక్రమానికి ఆహ్వానించలేదు. వాస్తవానికి కొత్త జోన్ శంకుస్థాపన అంటే అది పెద్ద సంబరంలా జరగాలి. కానీ ఆ సంతోషం ఎవరిలోనూ లేదు. ఇప్పటికీ అందరిలోనూ అనుమానాలే. ఇక్కడ జోన్ ఆపరేషన్లు ఇప్పట్లో మొదలవుతాయని ఎవరూ భావించడం లేదు. అంత బలంగా ఒడిశా అధికారులు లాబీయింగ్ చేస్తున్నారని చెబుతున్నారు.

**ఇవిగో భవనాలు...**

రైల్వే జోన్ కార్యకలాపాలు తక్షణమే ప్రారంభించడానికి విశాఖలో అనేక భవనాలు అందుబాటులో ఉన్నాయి. రైల్వేస్టేషన్ పునర్నిర్మాణంలో భాగంగా స్టేషన్ బయట 'గతిశక్తి' పథకంలో భాగంగా నాలుగు అంతస్థుల భవనాలు రెండు నిర్మించారు. ఒక్కో అంతస్థులో 4,500 చదనపు అడుగుల స్థలం అందుబాటులో ఉంది. కింద గ్రౌండ్ ఫ్లోర్‌తో కూడా కలుపుకొంటే దాదాపు 50 వేల చదరపు అడుగుల విస్తీర్ణం కలిగిన కొత్త భవనాలు ఉన్నాయి. ఇవి కాకుండా డీఆర్ఎం బంగ్లా పక్కన ప్రభుత్వ పాఠశాలను ఇటీవల ఖాళీ చేయించేశారు. సుమా రు రెండు ఎకరాల విస్తీర్ణంలో అందులో తరగతి గదులు ఉన్నాయి. వీటిని జోనల్ కార్యాలయం పూర్తయ్యేంతవరకు ఉపయోగించుకోవచ్చు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు కేంద్రంతో మాట్లాడి తక్షణమే రైల్వే జోన్ ఆపరేషన్లు మొదలయ్యేలా చూడాలి. దీనికి అవసరమైన గజిట్ ప్రకటించేలా చూడాలి.

# రాజ్ కసిరెడ్డి అరెస్టు

సోమవారం సాయంత్రం అత్యంత నాటకీయ పరిణామాల మధ్య రాజ్ కసిరెడ్డిని హైదరాబాద్ (శంషాబాద్) విమానాశ్రయంలో అరెస్టు చేశారు. రాత్రికి రాత్రి ఆయనను విజయవాడకు తరలించారు.

మద్యం స్కామ్ లో కీలక సూత్రధారి రాజ్ కసిరెడ్డిని పోలీసులు అరెస్టు చేశారు. నాలుగుసార్లు విచారణకు డుమ్మా కొట్టిన ఆయన ఆచూకీ కోసం తీవ్రంగా ప్రయత్నించి... చివరకు విజయం సాధించారు. శుక్రవారం రాజ్ తండ్రి ఉపేందర్ రెడ్డిని ప్రశ్నించిన సంగతి తెలిసిందే. విచారణ ముగిసిన వెంటనే... 'పోలీసులు ఏం అడిగారు?' అంటూ రాజ్ తన తండ్రిని వాట్సాప్ ద్వారా ఆరా తీశారు. అప్పటికే ఉపేందర్ రెడ్డి ఫోన్‌పై నిఘా వేసిన 'సిట్' సిబ్బంది... ఆ మెసేజ్ గోవా నుంచి వచ్చినట్లు గుర్తించారు. 'లొకేషన్' తెలియడంతో... గోవాకు వెళ్లి ఆయనను పట్టుకొచ్చేందుకు రంగం సిద్ధం చేశారు. సోమవారం ఉదయం విజయవాడ నుంచి ఒక బృందం గోవాకు చేరుకుంది. అయితే... జగన్ హయాంలో 'వైపీఎస'గా పని చేసిన ఒక పోలీసు అధికారి వెంటనే రాజ్ కసిరెడ్డిని అప్రమత్తం చేసినట్లు సమాచారం. మరోవైపు... ఎంపీ మిథున్ రెడ్డికి కల్పించినట్లు తనకూ అరెస్టు నుంచి మధ్యంతర రక్షణ కల్పించాలని ఆయన వేసిన పిటిషన్‌పై విచారణను హైకోర్టు వాయిదా వేసింది. ఆయనకు తక్షణ ఉపశమనం లభించలేదు.దీంతో... ఆయన వ్యూహాత్మకంగా ఒక ఆడియో రిలీజ్ చేశారు. "మంగళవారం సిట్ ముందు విచారణకు హాజరవుతాను" అని అందులో తెలిపారు. అయినా సరే... పోలీసులు గోవాకు బయలుదేరారు. అక్కడ... రాజ్ కసిరెడ్డి ఫోన్ చివరి లొకేషన్ వద్దకు వెళ్లి వెతికినా ఆచూకీ లభించలేదు. ఆయన గోవా నుంచి హైదరాబాద్‌కు చెక్కేసినట్లు గుర్తించారు.

**పేరు మార్చి... ఏమార్చాలని..**

రాజ్ కసిరెడ్డి పోలీసులను ఏమార్చేందుకు మరో ఎత్తు వేశారు. 'రాజేశ్ రెడ్డి' పేరుతో నకిలీ ఐడీతో గోవా నుంచి ఇండిగో విమానంలో శంషాబాద్‌కు చేరుకున్నారు. ఈ విషయాన్ని కూడా పోలీసులు గుర్తించారు. రాజ్ కసిరెడ్డి హైదరాబాద్‌లో దిగగానే అదుపులోకి తీసుకునేందుకు 'సిట్'కు చెందిన మరో బృందం సిద్ధమైంది. సోమవారం సాయంత్రం శంషాబాద్ విమానాశ్రయం 'అరైవల్' గేట్ ముందు అధికారులు వేచి చూస్తున్నారు. అయితే... రాజ్ కసిరెడ్డి పథకం వేరు. ఆయన.. హైదరాబాద్ నుంచి చెన్నైకి మరో టికెట్ బుక్ చేసుకున్నారు. బహుశా... చెన్నై నుంచి విదేశాలకు చెక్కేయాలన్నది ఆయన ఆలోచనగా తెలుస్తోంది. రాజ్ ఎంతకీ బయటికి రాకపోవడంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. శంషాబాద్ విమానాశ్రయం పోలీసులు, అధికారుల సహకారంతో తామే లోపలికి వెళ్లారు. అక్కడ రాజ్ కసిరెడ్డిని గుర్తించిన తక్షణం అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మరో హైడ్రామాకు తెరలేపారు. "రేపు (మంగళవారం) విజయవాడలో విచారణకు హాజరవుతాను. నన్ను వదిలేయండి" అని పదేపదే కోరారు. పోలీసులు ఆయన మాటల్ని వినిపించుకోలేదు. "నాలుగు సార్లు నోటీసులిచ్చినా రాలేదు. ఇప్పుడుమాత్రం వస్తావని నమ్మేదెలా!? మాతోపాటు ఇప్పుడే రావాల్సిందే" అని స్పష్టం చేశారు. రాజ్ కసిరెడ్డిని అరెస్టు చేస్తున్నట్లు ఆయన తండ్రికి ఫోన్ ద్వారా సమాచారం అందించారు. సోమవారం రాత్రి 11 గంటల సమయంలో ఆయనను విజయవాడలోని 'సిట్' కార్యాలయానికి తీసుకొచ్చారు. మంగళవారం సీఐడీ కోర్టులో హాజరు పరచనున్నారు.

**సూత్రధారి ఆయనే...**

మద్యం కుంభకోణంపై దర్యాప్తు చేపట్టిన 'సిట్'... ఏపీ బేవరేజెస్ మాజీ ఎండీ వాసుదేవ రెడ్డి, మాజీ ఎంపీ విజయసాయిరెడ్డితో మొదలుకుని... ఎంపీ మిథున్ రెడ్డి వరకు అనేకమందిని ప్రశ్నించింది. మద్యం వ్యాపారులనూ విచారించింది. టెక్నాలజీని ఉపయోగించి కీలక ఆధారాలు సేకరించింది. జగన్ హయాంలో మద్యం పాలసీ రూపకల్పన నుంచి దాని అమలు, జే-బ్రాండ్లను ప్రవేశపెట్టడం, కమీషన్ల వసూలు చేయడం, ఆ మొత్తాన్ని చేరాల్సిన చోటికి చేర్చడం... ఇలా ఏడంచెల్లో సాగిన కుంభకోణంలో రాజ్ కసిరెడ్డి కీలక పాత్ర పోషించినట్లు గుర్తించింది. పేరుకు జగన్ ప్రభుత్వంలో ఐటీ సలహాదారు పదవి! కానీ... చేసిందంతా 'లిక్కర్' లెక్కలే! రాజ్ కసిరెడ్డిని పిలిచి ప్రశ్నించేందుకు పోలీసులు ఎంతగా ప్రయత్నించినా ఆయన సహకరించలేదు. మొబైల్ ఫోన్లు స్విచ్ఛాఫ్ చేసి ఇంటి నుంచి అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. 'సిట్' అధికారులు 15 బృందాలుగా ఏర్పడి... హైదరాబాద్‌లోని ఆయన నివాసం, వ్యాపార కార్యాలయాలు, కుటుంబ సభ్యుల ఆర్థిక లావాదేవీల్లో రెండు రోజులపాటు సోదాలు జరిపారు. కీలక డాక్యుమెంట్లు సీజ్ చేశారు. ఆర్థిక మూలాల్ని స్తంభింపజేశారు. లుక్ అవుట్ సర్క్యులర్(ఎల్ఓసీ) కూడా జారీ చేశారు. ఆయన తండ్రి ఉపేందర్ రెడ్డిని విచారణకు పిలిచి గౌరవంగా మాట్లాడారు. 'మీ కుమారుడు విచారణకు వచ్చి మాకు సహకరించక పోతే చట్ట పరంగా చేయాల్సినంత చేస్తాం' అని స్పష్టం చేశారు. చివరికి... సోమవారం రాజ్ కసిరెడ్డి కలుగులో నుంచి బయటికి రావడం, పోలీసులు పట్టేసుకోవడం జరిగిపోయింది. ఆయనను కస్టడీలోకి తీసుకుని... మద్యం స్కామ్ నుంచి లబ్ధి పొందిన 'అసలు బాస్'లు ఎవరు, ఎన్ని వేల కోట్లు వెనకేసుకున్నారు... ఆ డబ్బు ఎలా చేతులు మారింది... అనే వివరాలను రాబట్టే అవకాశముంది.

# టీటీడీలో వేగంగా డిజిటలైజేషన్

వేల ఏళ్ల చరిత్ర గల తిరుమల క్షేత్ర పరిపాలన బాధ్యతలను 1843 వరకు ఎందరో రాజులు, ఆర్కాటు నవాబులు, ఈస్టిండియా కంపెనీ ప్రతినిధులు, బ్రిటిష్ అధికారులు నిర్వహించినట్టు చరిత్ర ద్వారా తెలుస్తోంది. 1933 వరకు క్షేత్ర పాలనను మహంతులు చూసుకోగా, ఆ తర్వాత బ్రిటిష్ ప్రభుత్వం తిరుమల తిరుపతి దేవస్థానంతో పాటు ధర్మకర్తల మండలిని ఏర్పాటు చేసింది. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత పూర్తిస్థాయిలో టీటీడీ ఏర్పాటైంది. 1980 ముందు వరకు టీటీడీలో ప్రతిదీ పేపర్‌పైనే జరిగేది. అయితే కాలం గడుస్తున్న కొద్దీ ఎంతో విలువైన రికార్డులు పాడైపోతూ వస్తున్నాయి. దీంతో పాత రికార్డులన్నీ సంరక్షించేందుకు డిజిటలైజేషన్ చేయాలని టీటీడీ నిర్ణయించింది.

ఈ డిజిటలైజేషన్ ద్వారా పత్రాల రక్షణ, సంరక్షణ, స్కానింగ్, మైక్రోఫిల్మింగ్ వంటి కీలక చర్యలకు పూనుకుంది. ఈ పనుల నిర్వహణ కోసం ప్రభుత్వానికి చెందిన ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ (ఏపీటీఎస)ను టీటీడీ అధికారికంగా నియమించింది. ఏపీటీఎస్ టెండర్ ప్రక్రియ ద్వారా హైదరాబాద్‌కు చెందిన ఐరన్ మౌంటెన్ ఇండియా ప్రైవేట్ లిమిటెట్ 2023 ఆగస్టు నుంచే డిజిటలైజేన్ ప్రక్రియను ప్రారంభించింది. తొలుత 1.60 కోట్ల పేజీలను స్కాన్ చేయాలని అంచనా వేసినప్పటికీ ఇప్పటి వరకు దాదాపు 2.21 కోట్ల పేజీలను స్కాన్ చేశారు. ఇంకా స్కాన్ చేయాల్సిన రికార్డులు చాలానే ఉన్నాయి.

# ఇప్పటికే మాపై విమర్శలు

ముర్షిదాబాద్ అల్లర్ల నేపథ్యంలో బెంగాల్లో పరిస్థితిపై రాష్ట్రపతి ఆర్టికల్ 355 కింద నివేదిక కోరాలని దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు మంగళవారం పరిశీలించనుంది. కాబోయే ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ భూషన్ ఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం ముందుకు సోమవారం న్యాయవాది విష్ణు శంకర్ జైన్ ఈ అంశాన్ని తీసుకొచ్చారు. 2022లో బెంగాల్లో ఎన్నికల అనంతరం జరిగిన అల్లర్లకు సంబంధించి తన పిటిషన్ మంగళవారం విచారణకు వస్తోందని గుర్తు చేశారు. తాజాగా వక్ఫ్ చట్టానికి వ్యతిరేకంగా జరిగిన నిరసనల్లో హిందువులపై దాడులు జరిగాయని ప్రస్తావించారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో కేంద్ర పారా మిలిటరీ బలగాలను రంగంలోకి దించాలని, ముగ్గురు పదవీ విరమణ చేసిన న్యాయమూర్తులతో ఈ హింసపై దర్యాప్తు జరిపించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి ముర్షిదాబాద్ అలర్లపై ఆర్టికల్ 355 కింద నివేదిక తెప్పించుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించాలని అభ్యర్థించారు.

ఈ సందర్భంగా జస్టిస్ గవాయ్ స్పందిస్తూ, "ఇప్పుడు మమ్మల్ని మీ బాధ్యత మీరు నిర్వర్తించాలంటూ రాష్ట్రపతికి రిట్ ఆఫ్ మాండమస్ జారీ చేయమంటారా? ఇప్పటికే వేం కార్యనిర్వహణ అధికారాల్లోకి చొరబడుతున్నామని విమర్శలు వస్తున్నాయి" అని ప్రస్తావించారు. తమిళనాడు గవర్నర్ నిలిపేసిన బిల్లులన్నీ ఆమోదం పొందినట్లేనని ఇటీవల సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై ఉప రాష్ట్రపతి ధన్‌ఖడ్, బీజేపీ ఎంపీ నిశికాంత్ దూబె చేసిన వ్యాఖ్యలను దృష్టిలో ఉంచుకొని జస్టిస్ గవాయ్ ఈ విధంగా స్పందించారని భావిస్తున్నారు. అయితే, తాజా పిటిషన్‌ను మంగళవారం లిస్ట్ చేయడానికి జస్టిస్ గవాయ్ అంగీకరించారు. ఓటీటీల్లో, సోషల్ మీడియాలో అశ్లీల దృశ్యాలను నిలువరించాలని ప్రభుత్వాన్ని ఆదేశించాలని కోరుతూ దాఖలైన పిటిషన్ విషయంలోనూ జస్టిస్ గవాయ్ ఇదే విధంగా స్పందించారు. "ఎవరు నియంత్రించ గలరు? కేంద్రమే నియమ నిబంధనలు రూపొందించాలి. మేం పూనుకుంటే కార్యనిర్వాహక అధికారాల్లో చట్ట సభల అధికారాల్లో జోక్యం చేసుకున్నారంటారు" అని మరోసారి అన్నారు

# ఆ అధికారిని వదిలిపెట్టం



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో విభజన సమయంలో జరిగిన ఓ ఘటనలో అప్పటి తహసీల్దార్‌పై (ప్రస్తుతం డిప్యూటీ కలెక్టరు హోదాలో అమరావతి జీఏడీ ప్రొటోకాల్ డైరెక్టరుగా ఉన్నారు) సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆ అధికారిని క్షమించేది లేదని, ఆయనను వదిలిపెట్టే ప్రసక్తే లేదని స్పష్టం చేసింది. ఆ అధికారి కోర్టు పరిసరాల్లోనే ఉన్నారని ఆయన తరఫు న్యాయవాది తెలపగా, "ఆయన అమరావతి జైలులో ఉండదలుచుకున్నారా? లేదా తిహాడ్ జైలుకు రావాలి అనుకుంటున్నారా? చెప్పమనండి." అని న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయి హెచ్చరించారు. కేసు పూర్వపరాలివీ.. గుంటూరులో ఒక ప్రాంతం (అడవి తక్కెళ్లపాడు)లో ఆక్రమణలను తొలగించవద్దని 2013 డిసెంబరు 11న హైకోర్టు ఆదేశాలు ఇచ్చింది. ఆ ఆదేశాలను ఉల్లంఘించి 2014 జనవరిలో అప్పట్లో తహసీల్దార్‌గా ఉన్న ఆ అధికారి వాటిని తొలగించారు. దీనిని హైకోర్టు కోర్టు ధిక్కారం కింద పరిగణించి, రెండు నెలల జైలు శిక్ష విధించింది. దానిపై ఆయన వేసిన అప్పీలును హైకోర్టు డివిజన్ బెంచ్ కొట్టివేసింది. దీంతో ఆయన సుప్రీంకోర్టు తలుపు తట్టారు.

ఆయన పిటిషన్ సోమవారం విచారణకు వచ్చింది. ఆ అధికారి హైకోర్టు ఉత్తర్వులను ఉల్లంఘించడంపై జస్టిస్ గవాయ్ తీవ్రంగా స్పందించారు. కోర్టును ధిక్కరించి 80 మంది పోలీసులను తీసుకుని కూల్చివేతలు జరిపించడానికి వెళతారా? అక్కడ ఎన్ని ఇళ్లు కూల్చారు? అంటూ ఆగ్రహించింది. "హైకోర్టు ప్రతిష్ఠతో చెలగాటమాడితే ఎవరినైనా జైలులో వేస్తాం. ఆయన తనను తాను హైకోర్టు కంటే ఉన్నత వ్యక్తిగా భావిస్తున్నారా? చట్టాన్ని గౌరవించని వారికి ఎలాంటి మినహాయింపు ఉండదు." అని బెంచ్ వ్యాఖ్యానించింది. తనను ఆరోపణల నుంచి విముక్తి చేయాలని, పిటిషనర్‌కు ఇద్దరు పిల్లలున్నారని ఆయన తరఫు న్యాయవాది అభ్యర్థించగా, "ఇళ్లు కూల్చివేతల సమయంలో బాధితుల పిల్లల గురించి మీరు ఆలోచించారా? వారి సంగతేమిటి?." ఆయన జైలులో ప్రభుత్వ అతి??థ్యం స్వీకరించాల్సిందే," అని హెచ్చరించింది. ఆయన 48 గంటలు కస్టడీలో ఉంటే ఉద్యోగం పోతుందని తెలిపింది. "మేం ఆయన హోదానూ తగ్గించగలం. మళ్లీ తహసీల్దార్ కావాలని అనుకుంటున్నారేమో అడగండి." అని జస్టిస్ గవాయ్ వ్యాఖ్యానించారు. ఆయన కూల్చివేసిన ఇళ్లకు భారీ జరిమానా విధిస్తామని హెచ్చరించారు. అయితే, ఆయన పిటిషన్‌పై విచారణ కొనసాగించడానికి ఆయన అంగీకరించారు. "సాధారణంగా ఇలాంటి పిటిషన్లు విచారణకు స్వీకరించం. అయినా కొంత సహనం పాటిస్తూ నోటీసు జారీ చేస్తున్నాం. వచ్చేనెల ఐదో తేదీ వరకు హైకోర్టు ఆదేశాలపై స్టే విధిస్తున్నాం. బాధితులకు న్యాయసేవల అథారిటీ నుంచి న్యాయ సహాయం అందిస్తాం" అని వెల్లడించారు.

# అసెంబ్లీలో మంత్రి వ్యాఖ్యలతో కలకలం



**విల్లివాకం న్యూస్:** అసెంబ్లీలో సోమవారం ప్రశ్నోత్తరాల సమయంలో కూడలూరు నియోజకవర్గం నుంచి ఎ.డి.ఎం.కె. అసెంబ్లీ సభ్యుడు పొన్ జయశీలన్ తన నియోజకవర్గంలో చిన్న ఐటీ పార్కు ఏర్పాటు చేయాలని కోరారు. దానికి సమాచార సాంకేతిక శాఖ మంత్రి పీటిఆర్ పళనివేల్ త్యాగరాజన్ స్పందిస్తూ.. నా శాఖలోని సమస్యలను ఈ సమావేశంలోనే తెలియజేశాను.. నిధులు తక్కువ కేటాయిస్తున్నారు.. ఇతర రాష్ట్రాల మాదిరిగా టెక్నాలజీ పార్కులు మా శాఖ పరిధిలోకి రావు.. టైడల్ పార్కులు తదితరాలన్నీ పరిశ్రమల శాఖ పరిధిలోనే.. నిధులు, సామర్థ్యం, ??అధికారం ఉన్న మంత్రులను అడగండి. అన్నారు. మంత్రి స్వయంగా అసెంబ్లీలో ఇలాంటి ప్రభుత్వ వ్యతిరేక అభిప్రాయాన్ని నమోదు చేయడంతో ఒక్కసారిగా షాక్ తిన్న స్పీకర్ 'ఈ విషయంపై ముఖ్యమంత్రితో మాట్లాడి నిర్ణయం తీసుకోండి అన్నారు.

# ధైర్య సాహసాన్ని ప్రదర్శించిన యువకునికి ఎడపాడి బహుమతి



**విల్లివాకం న్యూస్:** ధైర్య సాహసాన్ని ప్రదర్శించిన యువకునికి ఎడపాడి పళనిసామి బహుమతి అందజేశారు. 16 ఏప్రిల్ 2025న చెన్నైలోని అరుంబాక్కం ప్రాంతంలో నిలిచిన వర్షపు నీటిలో కరెంటు ప్రవహిస్తుండగా అటుగా వెళ్తున్న రీగన్ (8 ఏళ్లు) అనే 3వ తరగతి విద్యార్థి నీళ్లలో కాలు పెట్టగానే విద్యుదాఘాతానికి గురై ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్నాడు. తంజావూరు ఓరత్తనాడ్ కు చెందిన కన్నన్ అనే యువకుడు అటుగా వచ్చి వెంటనే చిన్నారిని కాపాడాడు. తన ప్రాణాలను పణంగా పెట్టి చిన్నారిని కాపాడిన యువకుడి ధైర్యాన్ని అభినందిస్తూ.. అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి, శాసనసభ ప్రతిపక్షనేత, తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి ఎడప్పాడి పళనిస్వామి యువనేత కన్నన్‌ను స్వయంగా తన నివాసానికి ఆహ్వానించి అతడి ధైర్యసాహసాలను మెచ్చి బంగారు ఉంగరాన్ని బహుకరించి అభినందించారు.

# పరందూరు ప్రజలకు విజయ్ భరోసా



**విల్లివాకం న్యూస్:** చెన్నైలోని 2వ గ్రీన్ ఎయిర్‌పోర్టును కాంచీపురం సమీపంలోని పరందూర్‌లో నిర్మించాలని యోచిస్తున్నారు. కాంచీపురం సమీపంలోని పరంతూరు, నెల్వాయి, నాగపట్టు, అద్యర్‌పాక్కం మరియు ఏకనపురంతో సహా 13 గ్రామాలతో కూడిన 5,000 ఎకరాలకు పైగా విస్తీర్ణంలో పరందూర్ గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయం ఏర్పాటు కానుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భూసేకరణకు నోటీసులు జారీ చేశాయి. ఈ ప్రాజెక్టుపై ఆ ప్రాంత ప్రజలు తీవ్ర నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఏకనాపురం కేంద్రంగా కొనసాగుతున్న నిరసన 1,000వ రోజుకు చేరుకుంది. ఈ దశలో పరందూర్ ప్రజల నిరసన వెయ్యి రోజులు దాటిన తరుణంలో తమిళగ వెట్రి కళగం ప్రెసిడెంట్ విజయ్ ఎక్స్ సైట్ పోస్ట్ చేసి వారికి ఆశలు కల్పించారు. ఆ పోస్ట్‌లో, వెయ్యి రోజులుగా మానవ హక్కులు మరియు జీవితం కోసం పోరాడుతున్న నా ప్రియమైన పరందూరు ప్రజలారా, విశ్వాసం ఉంది, రేపు మనది! వేచి చూద్దాం అన్నారు.

# నీట్ రద్దుపై అన్నాడీఎంకే వైఖరి ఏమిటి? : స్టాలిన్




**విల్లివాకం న్యూస్:** తమిళనాడులో నీట్ పరీక్షను ఎవరు తీసుకొచ్చారనే విషయమై సోమవారం శాసనసభలో అన్నాడీఎంకే, డీఎంకేల మధ్య వాడివేడిగా చర్చ జరిగింది. ఆ సమయంలో అసెంబ్లీలో ప్రసంగించిన ముఖ్యమంత్రి ఎం.కె.స్టాలిన్ నీట్ పరీక్షను రద్దు చేస్తామని హామీ ఇచ్చిన మాట వాస్తవమే. మేము దానిని తిరస్కరించడం లేదు. మా సంకీర్ణ ప్రభుత్వం ఉండి ఉంటే కచ్చితంగా చేసి ఉండేవాళ్లం. కానీ ఇప్పుడు మీరు కూటమి కట్టారు. 'నీట్‌ను రద్దు చేస్తేనే మేం (బీజేపీ) కూటమిలో ఉంటామని చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారా? అని ప్రశ్నించారు.

# పోప్ ఫ్రాన్సిస్ కు స్టాలిన్, ఎడపాడి సంతాపం




**విల్లివాకం న్యూస్:** క్యాథలిక్ చర్చి అధినేత పోప్ ఫ్రాన్సిస్ సోమవారం కన్నుమూశారు. ఆయన మృతి పట్ల ప్రపంచ నేతలు సంతాపం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా పోప్ ఫ్రాన్సిస్ మృతి పట్ల తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె.స్టాలిన్, అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి పళనిస్వామి సంతాపం తెలిపారు. ముఖ్యమంత్రి ఎం.కె.స్టాలిన్ తన ఎక్స్ సైట్‌లో ప్రచురించిన పోస్ట్‌లో ఇలా అన్నారు. కాథలిక్ చర్చిని కరుణ మరియు ప్రగతిశీల విలువలతో నడిపించిన పరివర్తనాత్మక వ్యక్తి పోప్ ఫ్రాన్సిస్ మరణం పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. పేదల పట్ల అతని నిబద్ధత, అట్టడుగున ఉన్న వారిని ఆదరించడం మరియు న్యాయం, శాంతి మరియు మతాంతర సంభాషణల కోసం అతని న్యాయవాదం అతనికి కాథలిక్ ప్రపంచానికి మించిన గౌరవాన్ని సంపాదించిపెట్టాయన్నారు. ఎడప్పాడి పళనిస్వామి విడుదల చేసిన ప్రకటనలో ఇలా తెలిపారు. హిస్ హెూలీనెస్ పోప్ ఫ్రాన్సిస్ మరణం గురించి తెలుసుకుని నేను చాలా బాధపడ్డాను. అతని జీవితం దయ, వినయంతో కూడుకున్నది. శాంతి, ప్రేమ మరియు ఐక్యత సందేశంతో లక్షలాది మందిని ప్రేరేపించిన ఆధ్యాత్మిక నాయకుడిని ప్రపంచం కోల్పోయింది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఆయన మద్దతుదారులందరికీ నా హృదయపూర్వక సానుభూతి అని తెలిపారు.

# కాంగ్రెస్ ఎమ్మెల్యే రాజేష్ కుమార్ కు 3 నెలల జైలు శిక్ష



**అన్నానగర్ న్యూస్:** తమిళనాడు కాంగ్రెస్ శాసనసభ కమిటీ సభ్యుడు మరియు కిల్లియూర్ ఎమ్మెల్యే. రాజేష్ కుమార్ కు 3 నెలల జైలు శిక్ష విధించబడింది. 2014లో, అక్రమంగా సేకరించిన భూమిని తిరిగి స్వాధీనం చేసుకోవడానికి వెళ్ళిన ప్రభుత్వం అధికారులను ఆపి దాడి చేసాడనే ఆరోపణలు ఉన్నాయి. దాడి కేసులో ఎమ్మెల్యే రాజేష్ కుమార్ కు 3 నెలల జైలు శిక్ష, రూ.100 జరిమానా విధించారు. నాగర్‌కోయిల్ ప్రిన్సిపల్ అసిస్టెంట్ సెషన్స్ కోర్టు జడ్జి హసన్ మహమ్మద్ ఈ తీర్పును వెలువరించారు.




**వేలూరు న్యూస్** కాట్పాడి తాలూకా చెస్ అసోసియేషన్ వార్షిక సాధారణ సమావేశం కార్యదర్శి మనోహర్ అధ్యక్షతన జరిగింది ఇందులో రాయ వేలూరు జిల్లా చెస్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి మణికన్న స్వామి పాల్గొని పలు సలహాలు సూచనలు అందజేశారు సమావేశంలో సభ్యులు ప్రకాష్, లోక ప్రకాష్ ,పరమేష్ ,పవిత్ర తదితరులు పాల్గొన్నారు .

# డీఎంకే బీజేపీతో పొత్తు పెట్టుకున్నప్పుడు అది తీపిగా ఉంది, కానీ ఇప్పుడు అది చేదుగా ఉందా? ఎడప్పాడి పళనిస్వామి

**అన్నానగర్ న్యూస్:** తమిళనాడు అసెంబ్లీ ప్రాంగణంలో ప్రతిపక్ష నేత ఎడప్పాడి పళనిస్వామి విలేకరులతో సమావేశమయ్యారు. అప్పుడు ఆయన మాట్లాడుతూ తిరుచ్చిలోని ఉరైయూర్‌లో మురుగునీరు కలిపిన నీరు తాగి 4 మంది మరణించారు. తాగునీటిలో మురుగునీరు కలవలేదని, అందువల్ల ఎటువంటి మరణాలు సంభవించలేదని మంత్రి చెబుతున్నారు. తాగునీటిలోకి మురుగునీరు చేరడంపై కార్పొరేషన్ అధికారులకు ఫిర్యాదులు చేసినా చర్యలు తీసుకోలేదు. ఫిర్యాదు అందిన వెంటనే తాగునీటిలో మురుగునీరు కలిసే సమస్యకు సంబంధించి చర్యలు తీసుకుని ఉంటే ప్రాణనష్టం జరిగి ఉండేది కాదు. పండుగలో అందించే మజ్జిగ మరియు శీతల పానీయాల వల్లే ఈ సమస్య ఏర్పడిందని మంత్రి అంటున్నారు. చాలా మంది ఆలయ ఉత్సవానికి వెళ్ళినప్పుడు ఉరైయూర్ ప్రజలు మాత్రమే ఎందుకు ప్రభావితమవుతారు? సాఫ్ట్ డ్రింక్స్ సమస్య అయితే, చాలా ప్రాంతాల ప్రజలు ఎందుకు ప్రభావితం కావడం లేదు? అన్నాడీఎంకే–బీజేపీ పొత్తు గురించి ఎంకే స్టాలిన్ ఎందుకు ఆందోళన చెందుతున్నారు? ఎందుకు భయపడుతున్నావు? ఎవరితోనైనా పొత్తు పెట్టుకుంటాం. డీఎంకే పాలనకు వ్యతిరేకంగా ఓట్లు చెదరగొట్టకూడదనే ప్రాతిపదికన



బీజేపీతో పొత్తు. కేంద్రంలో కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రభుత్వం ఉన్న సమయంలో నీట్ పరీక్షకు నోటిఫికేషన్ జారీ చేయబడింది. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు నీట్ పరీక్షను ప్రవేశపెట్టారు. డీఎంకే నీట్ పరీక్షను తీసుకొచ్చింది, ఏఐఏడీఎంకే దానిని ఆపడానికి ప్రయత్నించింది. భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వచ్చి ఉంటే నీట్ రద్దు చేయబడి ఉండేదని ముఖ్యమంత్రి అంటున్నారు. కేంద్రంలో కాంగ్రెస్ పాలనలో నీట్ పరీక్షను ఎందుకు నిషేధించలేదు? డీఎంకే బీజేపీతో పొత్తు పెట్టుకున్నప్పుడు అది తీపిగా ఉంది, కానీ ఇప్పుడు అది చేదుగా ఉందా? అని ఆయన అన్నారు.

# మూఢనమ్మకాలను నిర్మూలించడానికి ప్రత్యేక చట్టం తీసుకువస్తారా? - మంత్రి రఘుపతి



**గిండి న్యూస్:** తమిళనాడు శాసనసభలో సోమవారం ప్రశ్నోత్తరాల సమయం జరుగుతోంది. తమిళనాడులో మూఢనమ్మకాలను నిర్మూలించడానికి ప్రభుత్వం ప్రత్యేక చట్టం తీసుకువస్తుందా? అని అడిగాడు. ఆ ప్రశ్నకు మంత్రి రఘుపతి స్పందిస్తూ, "ఒకరికి విశ్వాసం అంటే మరొకరికి మూఢనమ్మకం" అని అన్నారు. వారి హక్కులలో జోక్యం చేసుకోవడం సరైనది కాదు. మనం మన స్వంత సూత్రాలను అనుసరించగలిగేలా ఇతరుల మత విశ్వాసాలలో జోక్యం చేసుకోవడం సరైనదేనా? "మనం దాని గురించి ఆలోచించాలి" అని ఆయన అన్నారు.

# రాజ్యసభ జాబితాలో నా పేరు కూడా కనిపించకపోవచ్చు - వైకో




**గిండి న్యూస్:** రాజ్యసభ జాబితాలో కూడా తన పేరు కనిపించకపోవచ్చని ఎండిఎంకే ట్రేడ్ యూనియన్ జనరల్ కమిటీ సమావేశంలో వైకో అన్నారు. "నా పేరు రాజ్యసభ జాబితాలో లేకపోతే, దాని కోసం డిఎంకెను విమర్శిస్తూ ఎవరూ సోషల్ మీడియాలో రాయకూడదు" అని ఆయన అన్నారు. నేను రాజ్యసభ స్థానాన్ని వదులుకుని, రాబోయే 2026 అసెంబ్లీ ఎన్నికల్లో మరిన్ని సీట్లు గెలుచుకోవాలని ప్లాన్ చేస్తున్నాను. దీని ప్రకారం, 2026 ఎన్నికల్లో ఎండిఎంకె నుండి కనీసం 10 మంది ఎమ్మెల్యేలను శాసనసభకు పంపాలని లక్ష్యంగా పెట్టుకున్నాను" అని ఆయన అన్నారు.

# రాఘువేంద్ర స్వామి ఆలయంలో వార్షిక పూజలు



**వేలూరు న్యూస్ :** వేలూరు జిల్లా కాట్పాడి తాలూకా కాంగే నెల్లూరు ప్రాంతంలోని చెల్లి అమ్మ ఆలయం ఆవరణంలో వెలసిన శ్రీ రాఘవేంద్ర స్వామి ఆలయ మొదటి వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని స్వామివారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు పుష్పాలంకరణలు ఆరాధనలు ప్రత్యేక యాగ పూజలు జరిగింది ఇందులో 10 వ వార్డ్ కార్పొరేటర్ రమేష్ ముఖ్యఅతిథిగా పాల్గొని భక్తులకు అన్నదానం చేసి ఆలయంలో ప్రత్యేక పూజలు జరిపారు ఈ పూజా కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయిలో రెండో ర్యాంకు చదువుల తల్లికి ఘన సన్మానం : తలపా దామోదరం రెడ్డి



ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఫలితాలలో రాష్ట్రస్థాయిలో రెండవ ర్యాంకు సాధించినటువంటి ఏ.భావన అను విద్యార్థిని శ్రీకాళహస్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి చదువుల తల్లిని ఘనంగా సన్మానించారు. తలపా దామోదరం రెడ్డి మాట్లాడుతూ అత్యంత పేద కుటుంబంలో పుట్టిరాష్ట్రస్థాయిలో రెండవ ర్యాంకు సాధించడం చాలా గొప్ప విషయమని ప్రతి విద్యార్థి అదేవిధంగా చదివి వారి గురువులకు వారి తల్లిదండ్రులకు సమాజానికి మంచి పేరు తీసుకురావాలని భావి భారతదేశ నిర్మాణంలో భాగస్వాములు కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి మండలం అధ్యక్షులు సురేంద్ర రెడ్డి, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు ఆంటోనీ తదితరులు పాల్గొన్నారు.

# తక్షణం సీసీ రోడ్డుకు మరమ్మత్తులు.



ప్రజలు సూచించిన తక్షణం సిమెంట్ రోడ్డు మరమ్మతులు చేపట్టిన సంఘటన కుప్పం మున్సిపల్ పరిధిలో జరిగింది. 19 వ వార్డ్ లోని సెరికల్చర్ ఆఫీస్ సమీపాన సిసి రోడ్ డ్యామేజ్ కావడంతో అక్కడి ప్రజలు కౌన్సిలర్ మరియు మున్సిపల్ ఫ్లోర్ లీడర్ దామోదర్ నాయుడు దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. కమిషనర్ సానుకూలంగా స్పందించి వెంటనే ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్కు చెప్పడంతో సోమవారం సిమెంట్ రోడ్డు మరమ్మత్తులు చేయడం జరిగింది. తక్షణం పనులు చేపట్టిన మున్సిపల్ అధికారులకు, మున్సిపల్ కౌన్సిలర్ కు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

# మధ్యాహ్న భోజనం వర్కర్ల సమస్యలపై కడాపిడి కి వినతి.



కుప్పం నియోజకవర్గ పరిధిలోని మధ్యాహ్న భోజనం వర్కర్ల సమస్యలపై కుప్పం ఏరియా డెవలప్మెంట్ అథారిటీ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్ కు వినతిపత్రం అందజేశారు. సోమవారం కుప్పం ప్రాజెక్ట్ డైరెక్టర్ మరియు స్పెషల్ ఆఫీసర్ ను యూనియన్ నాయకులు చైతన్య కలిసి వినతి పత్రం అందజేశారు. పెండింగ్ జీతాలు ఇవ్వాలని, నిలిపివేసిన వర్కర్లను వెంటనే ఉద్యోగం లోకి పెట్టుకోవాలని, భవిష్యత్తు లో ఎవరినీ ఉద్యోగం లో నుండి తీసివేయకూడదని, జీతాలు పెంచాలని తదితర కోర్కెలను యూనియన్ నాయకులు పి. చైతన్య, యూనియన్ కుప్పం కార్యదర్శి ఆముద, శాంతిపురం యూనియన్ అధ్యక్షురాలు సావిత్రమ్మ, కార్యదర్శి కాంతమ్మ మరియు కుప్పం, శాంతిపురం యూనియన్ నాయకులు పి.డి.ని కలసి వినతి పత్రం అందజేశారు.

# జెడి(యు), బిజెపిలది 'అవకాశవాద' పొత్తు



బీహార్‌లో అధికార జెడి (యు), బిజెపి మధ్య పొత్తు 'అవకాశవాదంతో కూడుకున్నది' అని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ఆదివారం ఆరోపించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ 'అధికారం' కోసమే పక్షాలు మారుస్తుంటారని కూడా ఖర్గే ఆరోపించారు. బక్సార్‌లో దాల్సాగర్ స్టేడియంలో పార్టీ 'జై బాపు, జై భీమ్, జై సంవిధాన్' ర్యాలీలో ఖర్గే ప్రసంగిస్తూ, ఈ ఏడాది ద్వితీయార్ధంలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్‌డిఎ ప్రభుత్వానికి అధికార చ్యుతి కలిగించవలసిందిగా రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

'నితీశ్ కుమార్, బిజెపి మధ్య పొత్తు అవకాశవాదంతో కూడుకున్నది. రాష్ట్ర ప్రజలకు అది మంచిది కాదు. నితీశ్ కుమార్ కేవలం పదవి కోసం పక్షాలు మారుస్తుంటారు.మహాత్మా గాంధీని హత్య చేసిన సిద్ధాంతంతో జెడి (యు) చీఫ్ చేతులు కలిపారు' అని ఖర్గే ఆరోపించారు. బీహార్ కోసం రూ. 1.25 లక్షల కోట్ల ప్యాకేజీపై ప్రధాని నరేంద్ర మోడీ చేసిన వాగ్దానం సంగతి ఏమిటని కూడా ఆయన అడిగారు. ప్రధాని 'అబద్ధాల కర్మాగారాన్ని' నడుపుతున్నారని ఖర్గే ఆరోపించారు. 'ప్రధాని మోడీ 2015 ఆగస్టు 15న బీహార్‌కు వాగ్దానం చేసిన రూ. 1.25 లక్షల కోట్ల ప్యాకేజి గతి ఏమిటని బీహార్ ప్రజలు ఆయనను ప్రశ్నించాలి. ప్రధాని 'అబద్ధాల ఫ్యాక్టరీని' నడుపుతున్నారని ఖర్గే ఆరోపించారు. బీహార్‌లో రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్‌డిఎ ప్రభుత్వాన్ని ఓడించాలని ఆయన పిలుపు ఇచ్చారు. తదుపరి రాష్ట్ర ఎన్నికల్లో 'మహాఘట్‌బంధన్' కోసం ప్రజలు వోటు వేయాలని ఖర్గే కోరారు. నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా గాంధీపైన, రాహుల్ గాంధీపైన ఇడి ఇటీవల దాఖలు చేసిన చార్జి షీట్ గురించి ఖర్గే ప్రస్తావిస్తూ, 'కాంగ్రెస్‌నే లక్ష్యం చేసుకునేందుకే ఇది చేశారు. మా నేతలు భయపడజాలరు. ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ దేశం కోసం తమ ప్రాణాలు త్యాగం చేశారు' అని తెలిపారు. ఆర్ఎస్ఎస్, బిజెపి 'సమాజంలోని బలహీన వర్గాల సంక్షేమానికి అనుకూలం కాదు' అని కూడా కాంగ్రెస్ అధ్యక్షుడు ఆరోపించారు.

# ఇజ్రాయిల్ డిప్యూటీ కమాండర్‌పై వేటు



జెరూసలేం : గాజాలో గత నెలలో ఓ వాహన శ్రేణిపై దాడి చేసిన ఘటనలో ఒక డిప్యూటీ కమాండర్‌పై ఇజ్రాయిల్ సైన్యం వేటు వేసింది. మార్చి 23న రఫాలోని టెల్ అల్-సుల్తాన్ జిల్లాలో అంబులెన్సులపై, ఓ ఐరాస వాహనంపై ఇజ్రాయిల్ సేనలు దాడులు జరిపాయి. ఈ ఘటనలో ఎనిమిది మంది పాలస్తీనా రెడ్ క్రీసెంట్ సొసైటీ సభ్యులు, ఆరుగురు పౌర సిబ్బంది, ఓ ఐరాస ఉద్యోగి మరణించారు. ఈ ఘటనపై పెద్దఎత్తున విమర్శలు వ్యక్తమయ్యాయి. దీంతో సైనిక దర్యాప్తునకు ఇజ్రాయిల్ ఆదేశించింది. ఈ ఘటనలో సైన్యానికి సంబంధించి వృత్తిపరమైన వైఫల్యాలు చోటుచేసుకున్నట్లు తేలింది. దీంతోనే డిప్యూటీ కమాండర్‌పై వేటు పడింది. ఘటన సమయంలో వాహనాలకు ఎటువంటి ఎమర్జెన్సీ సిగ్నల్స్ లేవని ఇజ్రాయెల్ తొలుత పేర్కొంది. అయితే, వైద్య బృందంలో ఒకరి సెల్‌ఫోన్ నుంచి సేకరించిన వీడియో ఫుటేజీ మాత్రం దీనికి విరుద్ధంగా ఉంది. దీంతో వెనక్కి తగ్గిన సైన్యం.. ఈ ఘటనపై విచారణకు ఆదేశించింది. చీకట్లో సంబంధిత వాహనాలను హమాస్ మిలిటెంట్లకు చెందినవిగా ఐడీఎఫ్ డిప్యూటీ బెటాలియన్ కమాండర్ అంచనా వేసినట్లు తేలింది. అయితే, ఘటనా స్థలం నుంచి సేకరించిన వీడియోలో మాత్రం అంబులెన్సుల లైట్లు వెలుగుతున్నట్లు కనిపించాయి. తమ దళాలు పరిస్థితిని తప్పుగా అర్థం చేసుకోవడం వల్లే ఈ ఘటన చోటుచేసుకుందని సైన్యం తెలిపింది. ఐరాస సిబ్బంది వాహనంపై దాడిని ఆదేశాల ఉల్లంఘనగా పేర్కొంది. అంబులెన్సులను ధ్వంసం చేయాలనే నిర్ణయం తప్పేనని.. అయితే, ఈ ఘటనను దాచిపెట్టే ప్రయత్నం చేయలేదని ఇజ్రాయెల్ స్పష్టం చేసింది. ఇదిలా ఉండగా.. హమాస్ తన ఫైటర్లను అంబులెన్సులు, ఇతర అత్యవసర వాహనాల్లో తరలిస్తోందని, ఆస్పత్రులు, ఇతర పౌర సదుపాయాల్లో దాచిపెడుతోందని ఇజ్రాయెల్ పలు సందర్భాల్లో ఆరోపించింది.


ఈ నేపథ్యంలో ఇటువంటి దాడులను సమర్థించుకుంటోంది. అయితే, వైద్య యంత్రాంగం ఈ ఆరోపణలను ఖండించింది.

# భారత్ చేరుకున్న అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్



అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ ఆయన సతీమణి ఉషా వాన్స్ కలిసి సోమవారం ఉదయం 10 గంటలకు ప్రత్యేక విమానంలో ఢిల్లీకి చేరుకున్నారు. వారి విమానం పాలం విమానాశ్రయంలో దిగగా.. కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ స్వాగతించారు. వారు భారత్‌లో నాలుగు రోజుల పాటు పర్యటంచనున్నారు. అమెరికా సెకండ్ లేడీ హెూదాలో స్వదేశానికి వచ్చిన తెలుగమ్మాయి ఉషా చిలుకూరి తన ముగ్గురు పిల్లలతో కలిసి భారత్ చేరుకొని ఘన స్వాగతాన్ని దక్కించుకుంది. నాలుగు రోజుల పర్యటనలో భాగంగా భారత ప్రభుత్వంతో కీలక విషయాలపై చర్చలు జరపనున్నారు. అలాగే దేశంలోని పలు చారిత్రక ప్రదేశాలను జేడీ వాన్స్ కుటుంబ సభ్యులు సందర్శించనున్నారు. ఈ రోజు సాయంత్రం అక్షర్ ధామ్ ఆలయానికి వెళ్లనున్నారు. అలాగే ఢిల్లీలో చేనేత ఉత్పత్తుల దుకాణాలను సందర్శిస్తారు. సాయంత్రం ప్రధాని మోడీతో ఆయన భేటీ కానున్నారు. వాణిజ్యం, సుంకాలు, ప్రాంతీయ భద్రతతోపాటు పలు ద్వైపాక్షిక అంశాలపై వీరు చర్చలు జరపనున్నారు. రేపు జైపూర్‌లో చారిత్రక ప్రదేశాల సందర్శన, ఎలుండి తాజ్‌మహల్ సందర్శించనున్నారు.

# ఉక్రెయిన్‌లో తాత్కాలిక కాల్పుల విరమణ



మాస్కో : ఈస్టర్ సందర్భంగా ఉక్రెయిన్‌లో తాత్కాలికంగా కాల్పుల విరమణను రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ శనివారం ప్రకటించారు. మాస్కో కాలమానం ప్రకారం శనివారం సాయంత్రం 6గంటల నుండి ఆదివారం అర్ధరాత్రి వరకు ఈ కాల్పుల విరమణ అమల్లో వుంటుందని తెలిపారు. ఈ సమయంలో అన్ని సైనిక కార్యకలాపాలు నిలిపివేయబడతాయని ప్రకటించారు. చీఫ్ ఆఫ్ ది జనరల్ స్టాఫ్ వాలెరి గ్రెసిమొవ్‌తో జరిగిన సమావేశంలో పుతిన్ ఈ ప్రకటన చేశారు. ఉక్రెయిన్ కూడా ఇదే పద్ధతిని అనుసరిస్తుందని భావిస్తున్నట్లు పుతిన్ పేర్కొన్నారు. అదే సమయంలో కాల్పుల విరమణ ఉల్లంఘనలు జరిగినా, శత్రువు నుండి కవ్వింపు చర్యలు ఎదురైనా, దురాక్రమణ చర్యలకు దిగినా వాటిని తిప్పికొట్టడానికి తమ బలగాలు సిద్ధంగా వుండాలని పుతిన్ స్పష్టం చేశారు.రాబోయే రోజుల్లో ఎలాంటి పురోగతి లేని పక్షంలో రష్యా, ఉక్రెయిన్‌ల మధ్య శాంతి ఒప్పందం కుదిర్చే ప్రయత్నాల నుండి అమెరికా వైదొలగుతుందని విదేశాంగ మంత్రి మార్కో రూబియో శుక్రవారమే హెచ్చరించిన నేపథ్యంలో ఈ ప్రకటన వెలువడింది. రష్యాలోని కుర్స్క్ ప్రాంతంలో పట్టున్న చిట్ట చివరి ప్రాంతాల్లో ఒకదాన్నుండి ఉక్రెయిన్ బలగాలను తమ సైన్యం పారద్రోలిందని రష్యా రక్షణ శాఖ ప్రకటించిన రోజునే ఈ ప్రకటన వెలువడింది. గతేడాది కుర్స్క ప్రాంతంలోకి ఉక్రెయిన్ బలగాలు అకస్మాత్తుగా చొరబడి స్వాధీనం చేసుకున్నాయి. ఉక్రెయిన్‌తో గల సరిహద్దులో కుర్క్ ప్రాంతంలో ఒలెషన్యా గ్రామాన్ని తమ బలగాలు స్వాధీనం చేసుకున్నాయని శనివారం రష్యా రక్షణ శాఖ ప్రకటించింది. ఒలెషిన్యా గ్రామానికి దక్షిణంగా 11కిలోమీటర్ల ప్రాంతంలో భీకరంగా పోరాటం సాగిందని రష్యా వార్తా సంస్థ టాస్ పేర్కొంది.

# జమ్మూ కాశ్మీర్‌లో భారీ వర్షాలు



శ్రీనగర్ : జమ్మూకాశ్మీర్‌లో భారీ వర్షాలు బీభత్సం సృష్టిస్తున్నాయి. రెండు రోజులుగా ఆగకుండా కురుస్తున్న కుండపోత వానల కారణంగా భారీగా కొండచరియలు విరిగిపడుతున్నాయి. నదులు పొంగిపోర్లుతున్నాయి. వర్షాల కారణంగా ఐదుగురు మరణించారని అధికారులు తెలిపారు. రాంబన్ జిల్లాలో దాదాపు 40 ఇళ్లు పూర్తిగా ధ్వంసం అయ్యాయి. వందలాది మంది వరదల్లో చిక్కుకునిపోయారు. చాలా చోట్ల విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో సహాయక చర్యలకు ఆటంకం కలుగుతోందని అధికారులు పేర్కొన్నారు. కొండ చరియలు విరిగి పడడంతో ప్రధాన మార్గాల్లో రాకపోకలు నిలిచిపోయాయి. శిథిలాల కింద వాహనాలు చిక్కుకుపోయినట్లు చెబుతున్నారు. పశ్చిమాసియాలోని ప్రత్యేకమైన వాతవరణ పరిస్థితుల వల్లే జమ్మూకాశ్మీర్‌లో భారీ వర్షాలు, తుఫాను సంభవించిందని వాతావరణ శాఖ తెలిపింది. ఐదేళ్లలో ఇంత భారీ స్థాయిలో వర్షాలు, బలమై గాలులు వీయడం ఇదే మొదటిసారని పేర్కొంది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షం కారణంగా వరదలు చీనాబ్ వంతెన సమీపంలోని ధరంకుండ్ గ్రామాన్ని ముంచెత్తాయని అధికారులు పేర్కొన్నారు. ఇళ్లు వాహనాలు కొట్టుకుపోయాయని.. ఇళ్లలోని ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడానికి సహాయ బృందాలు శ్రమిస్తున్నాయని తెలిపారు. ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా స్పందిస్తూ..ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలన్నారు. అత్యవసరం అయితే తప్ప బయటకు వెళ్లద్దని సూచించారు. రాంబన్‌లో కొండ చరియలు విరిగిపడడం వల్ల తీవ్ర ఆస్తి నష్టం సంభవించిందన్నారు. విపత్తు ప్రాంతాల్లో సహాయక చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు.

# యెమెన్‌పై విరుచుకుపడ్డ అమెరికా యుద్ధవిమానాలు



అమెరికా యుద్ధ విమానాలు యెమెన్ రాజధాని సనా సహా పలు నగరాలపై బాంబుల వర్షం కురిపించాయి. దాదాపు 50 లక్ష్యాలను ధ్వంసం చేసినట్లు అల్-అరేబియా పత్రిక పేర్కొంది. సనా, హొదైద, అమ్రాన్ నగరాలపై బాంబులు జార విడిచినట్లు తెలుస్తోంది. శనివారం రాత్రి ఈ దాడులు చోటుచేసుకున్నాయి. తాజా దాడుల్లో హొదైదలోని పోర్టు, విమానాశ్రయం కూడా ధ్వంసమైనట్లు హూతీలు చెబుతున్నారు. ముగ్గురు వ్యక్తులు చనిపోయినట్లు కూడా పేర్కొన్నారు. తమ దాడులు ఏమాత్రం ఆగవని అమెరికా సెంట్రల్ కమాండ్ ప్రకటించింది. కొన్ని రోజుల క్రితమే అమెరికా ఎర్ర సముద్రంలో నౌకాశ్రయంపై చేసిన దాడుల్లో 70 మంది చనిపోయారు. దాదాపు 171 మంది గాయపడ్డారు. ఇప్పటి వరకు జరిగిన దాడుల్లో ఇదే అత్యంత తీవ్రమైంది. ఈ దాడిపై ఐరాస ప్రధాన కార్యదర్శి ఆంటోనియో గుటెర్రెస్ స్పందించారు. ఈ చర్యలు తీవ్ర ఆందోళనకరమన్నారు. హూతీ రెబల్స్ విషయంలో అత్యంత కఠినంగా వ్యవహరించాలని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఆదేశించడంతో ఈ దాడులు జరుగుతున్నాయి.

# రాజ్‌కు స్పందించే ముందు రష్మి అనుమతి కోరారా?



ముంబయి : ఎంఎన్ఎస్ చీఫ్ రాజ్ థాక్రే ప్రకటనకు స్పందించే ముందు శివసేన (యుబిటి) అధ్యక్షుడు ఉద్ధవ్ థాక్రే తన భార్య రష్మి థాక్రేను సంప్రదించారా అని మహారాష్ట్ర మంత్రి, బిజెపి నేత నితేష్ రాణె ఆదివారం ప్రశ్నించారు. విడిపోయిన జ్ఞాతులు ఉద్ధవ్, రాజ్ మధ్య పొత్తు గురించిన ఊహాగానాలకు రాజ్ ప్రకటన దారి తీసిన విషయం విదితమే. రాజ్, ఉద్ధవ్ కొన్ని రోజులుగా చేస్తున్న ప్రకటనలు వారి మధ్య రాజీకి అవకాశం ఉందనే ఊహాగానాలకు దారి తీశాయి. తాము 'చిన్న సమస్యలను' పట్టించుకోకుండా, మహారాష్ట్ర, మరాఠీ 'మనూల' కోసం చేతులు కలపవచ్చుననే సంకేతాలను వారి వ్యాఖ్యలు వదిలాయి. రాణె ఒక హిందీ వార్తా చానెల్‌తో పాడ్‌కాస్ట్‌లో మాట్లాడుతూ, 'ఎంఎన్ఎస్‌తో చేతులు కలపడానికి ఉపక్రమించడానికి ముందు రష్మి థాక్రే అనుమతి తీసుకున్నారా అని ఉద్ధవ్ థాక్రేను మీరు అడగాలి. అటువంటి నిర్ణయాల్లో ఆమె అభిప్రాయానికి మరింత విలువ ఉంటుంది' అని చెప్పారు. ఉద్ధవ్, రాజ్ మధ్య 'తీవ్ర విభేదాలు ఏవీ' లేనప్పటికీ శివసేన నుంచి రాజ్ నిష్క్రమణలో 'ప్రధాన పాత్ర' పోషించిన వ్యక్తి రష్మి థాక్రే అని రాణె ఆరోపించారు. శివసేన (యుబిటి), మహారాష్ట్ర నవనిర్మాణ్ సేన (ఎంఎన్ఎస్) చేతులు కలిపే అవకాశాలపై ప్రశ్నకు రాణె సమాధానం ఇస్తూ, బిజెపి నాయకత్వంలోని మహాయుతి మహారాష్ట్రలో అఖండ విజయం సాధించిందని చెప్పారు. 'వారి మధ్య పొత్తు గురించి మేము ఆందోళన చెందడం లేదు' అని రాణె స్పష్టం చేశారు.

# గాజాపై దాడులు కొనసాగిస్తాం

జెరూసలెం : గాజాపై దాడులను కొనసాగిస్తామని ఇజ్రాయిల్ ప్రధాని నెతన్యాహూ పేర్కొన్నారు. ఇజ్రాయిల్ మనుగడ సాగించాలంటే పోరాడుతూనే ఉండాలని స్థానిక మీడియా తెలిపింది. శనివారం రాత్రి నెతన్యాహూ ఒక మీడియా సందేశాన్ని మీడియాకు విడుదల చేశారు. విజయం కోసం మన ఉనికి కోసం పోరాడుతూనే ఉండటం తప్ప, వేరే మార్గం లేదని అన్నారు. హమాస్‌ను ఓడించడం, గాజాలో బందీలుగా ఉన్న 59 మందినికి రక్షించడం కోసం పోరాటం తప్పదని అన్నారు. కాల్పుల విరమణ ప్రతిపాదనను హమాస్ తిరస్కరించడంతోనే గాజాపై బాంబు దాడులు కొనసాగిస్తున్నామని అన్నారు. హమాస్ డిమాండ్లకు లంగిపోతే మన సైనికులు, మరణించిన, గాయపడిన హీరోలు సాధించిన అద్భుతమైన విజయాలన్నీ వృథా అవుతాయని అన్నారు. నెతన్యాహూ ప్రసంగాన్ని హెూస్టేజ్ ఫ్యామిలీ ఫోరం ప్రధాన కార్యాలయం ఖండించింది. బందీలను విడుదల చేయించడంలో నెతన్యాహూకి స్పష్టమైన ప్రణాళిక లేదని విమర్శించింది.

## పాకిస్థాన్‌లో హిందూ మంత్రిపై దాడి

లాహెూర్ : పాకిస్థాన్‌లో నిరసన ప్రదర్శనల దశలోనే ఓ హిందూ మంత్రిపై అల్లరిమూకలు దాడి జరిపాయి. దేశంలోని దక్షిణ ప్రాంతంలోని సింధులో ఇరిగేషన్ క్రాలువ పనుల విషయంలో నిరసనలు చెలరేగాయి. మత వ్యవహారాల సహాయ మంత్రి అయిన కియాల్ దాస్ కొహిస్థానీ ఈ ప్రాంతంలో ఉండగా నిరసనకారులు ఆయనను గుర్తించి, ఆయనపై టొమాటలు , ఆలుగడ్డలతో దాడికి దిగారు. దీనితో ఈ ప్రాంతంలో ఉద్రిక్తత నెలకొంది. మంత్రి తమ కాన్వాయ్‌తో ఈ ప్రాంతంలో సంచరిస్తూ ఉండగానే నిరసనకారులు ఆయనను టార్గెట్ చేసుకున్నారని వార్తా సంస్థలు తెలిపాయి. సింధ్ లోని థట్టా జిల్లాలో జరిగిన ఘటనలో ఆయన ఎటువంటి గాయాలు లేకుండా తప్పించుకోగలిగారు. మంత్రివర్గ సహచరుడిపై దాడిని పాకిస్థాన్ ప్రధాని నవాజ్ షరీఫ్ ఖండించారు. ఘటనపై పూర్తి స్థాయి దర్యాప్తు జరిపిస్తామని, దుండగులను శిక్షిస్తామని తెలిపారు.

